జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | శుక్రవారం 8 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 284 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సాధారణ ట్రాఫిక్ లోనే సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్

ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

వాహనదారులకు ఇబ్బంది పెట్టాల ట్రాఫిక్ ఆపొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఆదేశాలు

ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సామాన్యుడిలానే జూబ్లీహిల్స్ లోని తన ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్

**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి)**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకుంటూ సామాన్యుల ఇబ్బందులను తొలగించేలా వీవీఐపీ కల్చర్కు స్వస్తి పలికారు. సాధారణంగా సీఎం కాన్వాయ్ వెళ్తే కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిపివేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తన కోసం వాహనాలను నిలిపివేసి ప్రజల సమయాన్ని వృథా చేయవద్దని, కేవలం సింగిల్ లైన్ విధానాన్ని పాటిస్తూ సామాన్యులకు ఆటంకం కలగకుండా చూడాలని డీజీపీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు గురువారం శంషాబాద్ విమానాశ్రయం నుండి జూబ్లీహిల్స్ వెళ్లే సమంలో ఎక్కడా ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా సాధారణ వాహనాల మధ్యనుండే కాన్వాయ్ ని పోలీసులు పంపించారు. ప్రజా ప్రభుత్వం అంటే సామాన్యులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ట్రాఫిక్ లో పయనించ డంపై ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై
# కారు బీభత్సం

కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని, కారు పల్టీ

కారులో ఉన్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులకు గాయాలు






**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి)**

కారు బీభత్సం సృష్టించి డివైడర్ను ఢీకొని పల్టీలు కొట్టి ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులకు గాయాలైన ఘటన రాజేంద్రనగర్ లోని పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై చేసుకుంది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ సిహెచ్, రాజు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హిమాయత్ సాగర్ లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు షఫియాన్ అర్షక్, అతిఫ్, అబ్దుల్లాలు గురువారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఆరాంఘర్ వైపు నుంచి మెహదీపట్నం వెళ్లేందుకు పీవీ ఎక్స్ప్రెస్ వేపైకి కారు (టీూ 09 జుఎ 5663) లో బయలుదేరారు. పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 150 వద్ద అతి వేగంగా వెళ్లే కారు అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది,అనంతరం కారు పల్టీలు కొట్టి అవతలి వైపు రోడ్డుపై పడిపోయింది. ఆసమయంలో అవతల వైపు నుంచి వాహనాలు రాకపోవడంతో మరో ప్రమాదం తప్పింది. కారు రోడ్డుకు అడ్డంగా బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కారు ను రోడ్డుపై నుంచి తొలగించి పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. అతివేగం కారణంగానే కారు డివైడర్ను ఢీకొని పల్టీలు కొట్టినట్లు తెలిపారు.

### తెలంగాణ ఫుడ్స్ నూతన క్యాంటీన్ నిర్మాణం భూమిపూజా కార్యక్రమాన్ని

# ప్రారంభించిన మంత్రి సీతక్క
# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ మే 7, ప్రజా జ్యోతి :**

నాచారం ప్రాంతంలోని టీజీ ఫుడ్స్ సంస్థలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎఫ్.ఏ. ఫహీమ్ , టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రం ట ఐఏఎస్ ఊ ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా సంస్థలో క్యాంటీన్ నూతన గోదాం ల నిర్మాణాలకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అంగన్వాడీ భవనాల నిర్మాణం, అలాగే టీచర్ల కొరత సమస్యపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే చర్యలు తీసుకుంటామని, అవసరమైన ఫైళ్లపై వెంటనే సంతకం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ అధికారులు ,పలువరు నేతలు తదితరులు పాల్గొన్నారు

## గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ సభ ఏర్పాట్ల పరిశీలన



**బోయిన్ పల్లి, మే 07. (ప్రజా జ్యోతి):**

ఈనెల 10వ తేదీన జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు సంబంధించి పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్ర బొగ్గు �c గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించారు. సభా ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, వేదిక నిర్మాణం తదితర అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించే వేదికగా ఈ సభ నిలుస్తుందని పేర్కొన్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ జాతీయ బీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, ఎంపీ ఈటల రాజేందర్ , బీజేపీ శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి మండలి పక్ష నేత ఏవిఎన్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య, అంజిరెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు
# ముఖ్యమంత్రి పర్యటనకు
# భారీ ఏర్పాట్లు చేస్తున్న
# జిల్లా యంత్రాంగం





**కొడంగల్ మే 7 ప్రజా జ్యోతి న్యూస్:**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా నేటి శుక్రవారం కొడంగల్ పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంలో జిల్లా యంత్రాంగం భారీ స్థాయిలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను సీఎం ఓ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ , దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతు రావు , సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి , జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గార్లతో కలసి ముఖ్యమంత్రి పాల్గొనే చోట్లతో పాటు బహిరంగ సభకు ఏర్పాటు చేసిన స్థలం , పార్కింగ్ స్థలము భోజనాల ఏర్పాటు చేసే స్థలాలను పర్యవేక్షించారు, ఏర్పాట్లలో భాగంగా కోడంగల్ మున్సిపల్ కేంద్రం ను రంగురంగుల విద్యుత్ దీపాల తో అలంకరించారు . ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 110 కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టడం హర్షనీయమని ఇక్కడి ప్రజలు పేర్కొనడం గమనార్హం. 110 కోట్లతో ఆలయ పునర్ నిర్మాణం తర్వాత ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 1000 మందికి ఉపాధి అవకాశాలు అవకాశాలతోపాటు ఆలయ పరిసరాల్లో వ్యాపార అవకాశాలు కూడా వృద్ధి వృద్ధి చెందుతుందని దాంతోపాటు కోడంగల్ ఒక పుణ్యక్షేత్రం గా విరాజిల్లడం ఖాయమని అధికారులు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలపై అవగాహన

మోమిన్‌పేట్ మే 7 (ప్రజా జ్యోతి ): మోమిన్‌పేట్ మండలంలోని మోమిన్‌పేట్ మరియు కేసారం గ్రామాల్లో మే డే వేడుకల సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సహాయ కార్మిక అధికారి ఎం. యాదయ్య పాల్గొని కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కేవలం రూ.110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న కార్మికులకు ఐదు సంవత్సరాలపాటు కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఈ కార్డు కలిగిన కార్మికులకు ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రసూతి సహాయం మరియు వివాహ కానుక కింద రూ.30 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని వివరించారు.



అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రూ.60 చెల్లించి మీ సేవ ద్వారా కార్డు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా నగదు జమ అవుతుందని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని కార్మికులకు సూచించారు.

గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 1,238 మంది కార్మికులు లబ్ధి పొందినట్లు తెలిపారు. వికారాబాద్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 25,674 మంది నిర్మాణ కార్మికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి జిల్లా కోఆర్డినేటర్, ఎన్జీఓ ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాసియోదీన్ , ఫీల్డ్ అసిస్టెంట్ డి.అశోక్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు వరం-వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్

– రైతులకు ఆర్థిక భరోసా :సర్పంచ్ వెంకటేష్ మహారాజ్



బషీరాబాద్ మే 07 ప్రజాజ్యోతి :రైతులకు వ్యవసాయ రంగంలో ఉరాట కలిగించే విధంగా పంపుసెట్లకు సోలార్ విద్యుత్తు అందించడం వరంగా మారుతుందని సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు అర్హులైన రైతులకు లబ్ధిదారుల ప్రయోజనాల కోసం పీఎం కిషన్ కంపోనెంట్ ఏ పథకం అమలు చేస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంతో రైతులకు విద్యుత్ ఖర్చులు తగ్గి ఆర్థికంగా భరోసా కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అభివృద్ధి కోసం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. సోలార్ పంప్ సెట్లు ద్వారా పగటివేలలోని సాగునీరు అందుబాటులోకి రావడంతో వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని పేర్కొన్నారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయం రంగాన్ని బలోపేతం చేయడానికి ఇలాంటి పథకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిత, కరెంటు ఏఈ అరవింద్, నసీం నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధం

–బిజెపి దౌర్జన్య రాజకీయాలు మానుకోవాలి

–బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి



తాండూరు మే 7 ప్రజా జ్యోతి :– తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలకే భద్రతా లేకుంటే ఎలా అని తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి ల కార్యాలయాలపై దాడి చేయడంతో పాటు వాహనాలను ధ్వంసం చేయడంలో బీజేపీ నాయకులు చేస్తున్న గుండా గిరి తనానికి నిదర్శనమని హెచ్చరించారు. శుక్రవారం రోజు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏం తప్పు మాట్లాడారని అలా రెచ్చిపోయారో అర్థం కావడం లేదని అన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు కూడా లేదా అంటూ గుర్తు చేశారు. రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సెంట్రల్ హోమ్ శాఖ సయాక మంత్రి బండి సంజయ్ ఇద్దరు కూడ గట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించినట్లు అనుమానాలు వస్తున్నాయని విమర్శించారు. మొన్న కరీంనగర్ లో దోపిడి చేసిన గనులు యూపీ, బీహార్ కి చెందినవిగ వినిపిస్తున్నవి అనే విమర్శలకు ఇలాగ చేసేదని బిజెపి తీరును తప్పు బట్టారు. బీజేపీ కి చెందిన రాష్ట్రాలనుండి అక్రమంగా ఆయుధాలను తెప్పించి తెలంగాణను మాఫియా కల్చర్ రాష్ట్రంగా చేయడానికి ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నట్టు కనపడుతున్నవని ఎద్దేవ చేశారు. ఇట్లాంటి కుట్రలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టి తెలంగాణలో శాంతి భద్రతలకు సహకరిస్తామని చెప్పారు. ఇంకో సారి ఇలాంటి సంఘటన రిపీట్ అయితే కరీంనగర్ లో జరిగిన దాడి పునరావృతం కావచ్చని గుర్తు చేశారు. దీనికి పోలీసులే తుది నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని కోరారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపియాలని డిమాండ్ చేశారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం








– ముఖ్యఅతిథి గా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

– చలివేంద్రం ని ఏర్పాటు చేసిన వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య బాబు కురుమ

– బాలయ్య బాబు కురుమ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారు

ఉప్పల్, మే 7, ప్రజా జ్యోతి : ఉప్పల్ నియోజకవర్గం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ నగర్ కాలనీ లో బాలయ్య బాబు కురుమ ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన బాలయ్య బాబు ను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. వెంకట్ రెడ్డి నగర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జలీల్ పాషా, సందీప్ భాస్కర్, ఉపేందర్ రెడ్డి ,వంజరి అంజయ్య చెంచులుఅంజయ్య, వెంకటేశ్వర్లు రాము ,కురుమ సంఘం అధ్యక్షులు గోటిక సత్తయ్య, జనరల్ సెక్రెటరీ సిద్దల సురేష్ ,కోశాధికారి బుడపట్ల ఎల్లయ్య, రేపు పరంధామా, వెంకటేశ్వర్లు షబ్బీర్ ,శంకర్ మాస్టరు, రాము సారా శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ చిగుళ్ల రాములు, గడ్డం నరసింహ, వెంకటయ్య మేస్త్రి గొలుసు స్వామి, గూటి స్వామి నరసింహ చారి ,చాకలి అంజయ్య ,బ్రహ్మచారి రవికుమార్ పుట్ట కృష్ణ అల్లం కొమురయ్య గుడుగుంట్ల సత్యనారాయణ, చెట్కూరి కుమార్ అల్లం మల్లేష్ మీస నరసింహ దూడల మల్లయ్య జోగు శీను, గుమ్ముల అశోక్ గడ్డం సురేష్ గుమ్ముల భాను, భాస్కర్ గడ్డం రమేష్ శ్రీశైలం, గుంట్ల శ్రీశైలం, చెట్కూరి రాజశేఖర్, పోచయ్య గుడు గుంట్ల రామచందర్ ,గొట్టికె శ్రీశైలం మీస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామపురం హనుమాన్ దేవాలయ ధర్మకర్త మొగుడంపల్లి నర్సిములును

– ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



యాలాల మే 7 ప్రజా జ్యోతి: దౌలపూర్ గ్రామానికి చెందిన మొగుడంపల్లి నర్సింలును రసూల్‌పూర్‌లోని శ్రీరామపురం హనుమాన్ దేవాలయ ఆలయ ధర్మకర్తగా నియమించడంతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు నర్సింలుకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసి భక్తులకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ల వెంకటయ్య, రెడ్డి అంజిలప్ప,దప్పు లాలప్ప,కృష్ణ గౌడ్,ఎం. పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ ఘటనపై ఉద్రిక్తత

## బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన డా. మెతుకు ఆనంద్

– కేంద్ర హోమ్ సహాయ మంత్రి గుండాహిజాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆవేదన



వికారాబాద్ ప్రతినిధి, మే07(ప్రజా జ్యోతి): కరీంనగర్‌లో గురువారం చోటుచేసుకున్న బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ తీవ్రంగా ఖండించారు. రక్షణ బాధ్యతలు వహించాల్సినవారే ఇలాంటి సంఘటనలకు కారణమవుతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ తన బాధ్యతలను విస్మరించి గూండాయిజానికి ప్రోత్సాహం ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, వాటిపై అతిగా స్పందించడం అనవసరమని ఆనంద్ అభిప్రాయపడ్డారు. కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతున్న అంశాలపై స్పందించకుండా, ఇలాంటి ఘటనలపై మాత్రమే ఆగ్రహం వ్యక్తం చేయడం సరైంది కాదన్నారు. ఇక, బీజేపీ ప్రజాప్రతినిధులు గెలిచిన ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని, గతంలో కామారెడ్డి ఘటనను కూడా గుర్తుచేశారు. రాజకీయ నేతలు పరస్పర ఆరోపణలకు బదులుగా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ధైర్యం ఉంటే కేటీఆర్ తో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ డ్రగ్ టెస్ట్‌కు సిద్ధమవ్వాలని సవాల్ విసిరారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంతో చర్చించి తెలంగాణకు నిధులు తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ఘనంగా “శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ చతుర్ద వార్షిక బ్రహ్మోత్సవాలు.

బ్రహ్మోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి ): 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మాతా గోవిందమాంబ, శ్రీ విరాట్ విశ్వకర్మ గాయత్రి కాశీ విశ్వేశ్వర స్వామి విశాలాక్షి దేవాలయ చతుర్త వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమాచారి, శేఖర్ చారి, బాలా చారి, సంతోష్ చారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మ చారి, బి. శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్ చారి, రవి చారి, సాయిలు చారి, మోహన్ రావు చారి, డివిజన్ నాయకులు కాలే నగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, రాజు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన నవజ్యోతి పాఠశాల విద్యార్థులను సన్మానించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి ): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ వారి నివాసంలో గిరి నగర్ డివిజన్ పరిధిలోని నవజ్యోతి పాఠశాలలో విద్యను అభ్యసించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు కనబరిచిన ఆ పాఠశాల విద్యార్థులను స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ విద్యార్థులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులందరూ మరింత ఉన్నతమైన ఫలితాలను సాధించి జీవితంలో మంచి స్థాయికి వివిధ రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా అత్యున్నతమైన ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో శ్రీశైలం గౌడ్ నగదు బహుమతి సైతం విద్యార్థులకు అందజేశారు.ఈ ఫలితాలను సాధనకు కృషిచేసిన పాఠశాలలోని ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉన్నత ఫలితాలను పాఠశాల యజమాన్యం సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రా రెడ్డి , స్కూల్ ఇన్చార్జ్ రామిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ



కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి ): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సిఎంసి 128 – చింతల్ డివిజన్ శివానగర్ కు చెందిన జి. అలివేలు భర్త పరంధాములు కు రూ.2,00,000/– (రెండు లక్షలు) మంజూరు కాగా, 129 – సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీకి చెందిన జి. ఫణి వెంకటేష్ సంతోష్ తండ్రి ఈశ్వర రావుకు రూ.2,00,000/– (రెండు లక్షలు) మంజూరు కాగా, 131– కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన సీ.నారాయణ తండ్రి లేట్ సత్యమ నాయుడు కు రూ.2,00,000/– (రెండు లక్షలు) మంజూరు కాగా ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు మొహమ్మద్ రఫీ, సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కేపీ.వెంకటేష్, బస్వరాజ్, కిషోర్ చారి, రాకేష్ జలిగాం, నార్లకంటి బాలయ్య, సామ్రాట్, ఎండీ.నసీరుద్దీన్, రమణా రెడ్డి, ఆంజనేయులు, శంకర్, వెంకటేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం చైర్మన్‌గా దేవర వెంకట్‌రెడ్డి బాధ్యతల స్వీకారం





**చేవెళ్ల, మే 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్, డైరెక్టర్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో గురువారం చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్‌గా దేవర వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు చింపుల శైలజ, కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, సహకార సంఘం సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాత మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటలు

- జెట్ మిషన్ తో మంటలను ఆర్పి వేసిన సిటీ కేబుల్ మాజీత్
- అభినందించిన సిఐ నర్సయ్య,మున్సిపల్ కమిషనర్ బాలాజీ






**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి):** కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయంలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. పాత మున్సిపల్ కార్యాలయంలో మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి వెంటనే మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సీఐ నర్సయ్యకు సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని జెట్ మిషన్ తో సిటీ కేబుల్ రిపోర్టర్ మజీద్ తన సమయస్ఫూర్తితో మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ వెస్ట్ సైడ్ లో మొట్ట మొదటి నూతన మంచినీటి నల్ల కనెక్షన్



**ఉప్పల్, మే 7, ప్రజా జ్యోతి :** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ వెస్ట్ సైడ్ లోని గ్రీన్ రిడ్జ్ అపార్ట్మెంట్లో మొట్టమొదటి నూతన మంచినీటి నల్ల కనెక్షన్ గురువారం హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జిఎం సంతోష్ కుమార్ సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెస్ట్ సైడ్ వాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు అపార్ట్మెంట్ వాసులు పాల్గొని వెస్ట్ సైడ్ మంచినీటి సరఫరా కోసం కృషిచేసిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం సంతోష్ కుమార్ డిప్యూటీ జిఎం సుప్రియ ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి శివప్రసాద్ విష్ణువర్ధన్ రెడ్డి కమల్ మాధవ రెడ్డి స్వప్న టీవీఎస్ఎస్ కృష్ణ గోవర్ధన్ సందీప్ తదితర అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు కరువు

- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ




యాచారం, మే 07 (ప్రజాజ్యోతి): మండలం పరిధిలో చింతపట్లలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వడ్లు అరబోసుకోవడానికి సరైన స్థలం లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతుల దగ్గర ఒక క్వింటాల్ కి మూడు కిలోల తరుగు తీయడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికీ రైతులు నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకి ఇప్పటికీ ఒక్కరి కూడా రైతు ఖాతాలో డబ్బులు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతు ఖాతాలలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే టోకెన్లు ఇచ్చి వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్ష రైతులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య చందు నాయక్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు తావునాయక్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కావలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- పూర్తి ఆధారాలతో సరైన ఫిర్యాదు చేయాలి
- పాలకవర్గం తప్పులు దాచి ఇతరుల్ని దొంగలంటారా.?
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎట్టి లక్ష్మయ్య



**యాచారం, మే 07 (ప్రజాజ్యోతి):** మొండి గౌరెల్లి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందేనని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెట్టి లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన గురువారం మాట్లాడారు. ఈ భూముల వ్యవహారంలో గ్రామపంచాయతీ పాలకవర్గం చేపడుతున్న కొన్ని చర్యలు చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఎవరి మీదైనా ఆరోపణలు చేసే ముందు పూర్తి స్థాయిలో నిజానిజాలు తెలుసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. గ్రామ పాలన వ్యవస్థ ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాల్సిందే తప్ప, కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తమ బాధ్యతలను గుర్తించి, త్రాగునీరు, మరుగుదొడ్లు, కాలువలు, రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సర్వే వ్యవహారాల్లో జోక్యం చేసుకుని, కొందరికి అనుకూలంగా సర్వేలు చేయించడం, మరికొందరి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. భూముల సర్వే సమయంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నియమావళి ప్రకారం వ్యవహరించాలని, సర్వే బృందంతో పాటు ప్రత్యక్షంగా హాజరై రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హద్దులు కొలిచి ఖచ్చితమైన నివేదిక అందించాలని కోరారు. ప్రభుత్వం కేటాయించిన సర్వే టీమ్, సిబ్బంది, సర్వే యంత్రాలతో పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు చెప్పినట్టుగా కాకుండా, నిబంధనల ప్రకారం అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. సర్వే సమయంలో రైతులు, అధికారులు ఉన్నప్పటికీ పాలకవర్గ సభ్యులు జోక్యం చేసుకోవడం సరికాదని ప్రశ్నించిన వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇకనైనా గ్రామపంచాయతీ పాలకవర్గం నీతి, నిజాయితీతో గ్రామ పరిపాలన కొనసాగించాలని, ఇతర శాఖల పనుల్లో జోక్యం చేసుకోకుండా గత సర్పంచి బండిమీద కృష్ణ మాదిగ చేసిన విధంగా పారదర్శక పరిపాలన అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెట్టి లక్ష్మయ్య కోరారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ కు అభినందనల వెల్లువ



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కు అభినందనలు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్మ సేవా సంఘాల నాయకులు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న కమ్మ నాయకులు రమేష్ ను ఆయన నివాసంలో, కార్యాలయంలో కలిసి బొకే ఇచ్చి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు వివిధ కులసంఘాల నాయకులు సైతం రమేష్ నివాసానికి పెద్ద ఎత్తునచేరుకుని అభినందించారు. చైర్మన్ గా కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఇతర సంఘాల కార్పొరేషన్ ల అభివృద్ధికి సైతం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధత నిజాయితీ కష్టించి పని చేసే తత్వం అందరినీ కలుపుకుపోయే విధానంతో రమేష్ సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు వివిధ హోదాల్లో పదవులను కేటాయిస్తోందన్నారు. పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న రమేష్ పార్టీలో తను అనుకున్న స్థానాన్ని చేరుకోగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ తనకు ఇచ్చిన పదవులను తాను బాధ్యతగా గౌరవంగా భావిస్తానని అందరినీ కలుపుకుపోతూ తన శక్తిమేరా ఆ పదవులకు వన్నెతెచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రాష్ట్ర వడ్డెర సహకార సంస్థ చైర్ పర్సన్ గా గుంజ రేణుక నియామకం



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, పిసిసి సభ్యురాలు, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి గుంజ రేణుక నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన ఈ పదవీ బాధ్యతలు మరింత బాధ్యతను పెంచాయని, పార్టీ పటిష్టతకు, సంఘ అభ్యున్నతికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి, జానారెడ్డి కి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, సంఘం వ్యవస్థాపక గౌరవ జాతీయ అధ్యక్షులు ఎం. నారాయణస్వామి కి, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ కి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జివి నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు మంజల రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వంటిపులి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ నరసింహ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి ఇడిగోటి నాగేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాపెన్ గిరిబాబు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వేముల సుధాకర్, ఉమ్మడి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామి, కుల బంధువులందరి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపడంతో పాటు కుల బంధువులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**యాలాల్ మే7ప్రజా జ్యోతి:** మండల కోస్గి మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన రవి గౌడ్ (22) బైక్ నెంబర్ టీఎస్ 34 హెచ్ 1978 పై తాండూర్ నుండి లక్ష్మీనారాయణపూర్ వైపు వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అదే మార్గంలో వెళ్తున్న ట్యాంకర్ లారీ నెంబర్ ఏపీ 39యు యం 2826 సమీపంలో ఉండగా,రవి గౌడ్ ప్రయాణిస్తున్న బైక్ స్కిడ్ కావడంతో అతను కిందపడిపోయాడు. ఈ క్రమంలో లారీ అతని మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు

## కొడంగల్‌లో సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహమేహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, మే 7( ప్రజా జ్యోతి):** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొడంగల్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. గురువారం ఆయన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇక ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, సీఎం భద్రతకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్..

నిన్నటితో ముగిసిన పాలకవర్గం పదవీకాలం..

రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ తోపాటు నాలుగు మునిసిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన



**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్,ఖమ్మం కార్పొరేషన్, సిద్దిపేట,అచ్చంపేట, జడ్చర్ల, నకిరేకల్,కొత్తూరు మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టీకే శ్రీదేవి (ఐఏఎస్) ప్రత్యేక అధికారులను నియమించింది. కొత్తూరు మున్సిపాలిటీకి సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీటికి ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ మున్సిపాలిటీలు కొనసాగనున్నాయి.

## ఎస్ఐ నాగరాజు సారధ్యంలో గంజాయి పట్టివేత





**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి.ఎన్.రెడ్డి నగర్‌లో సాగర్ కాంప్లెక్స్ మెయిన్ రోడ్ వద్ద ఎస్ఐ నాగరాజు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా గంజాయి ఉన్న కవర్‌ను పడేసి పారిపోవడానికి యత్నించారు. వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 22 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు నిందితులు శ్యామలపల్లి కరుణ్ కుమార్, బైలుపాటి రవికుమార్‌లను అరెస్టు చేశారు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం:పున్న గణేష్ నేత



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** రామకృష్ణపురం డివిజన్‌లో లక్ష్మీనగర్ కాలనీ రోడ్ నెం.1, ఎస్‌బీఐ కాలనీ రోడ్ నెం.4లో దెబ్బతిన్న రోడ్లను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత పరిశీలించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎంఎంసీ ఏఈ ప్రశాంతితో కలిసి సమస్యలను పరిశీలించి కొత్త సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపాలని కోరగా, వెంటనే పంపుతామని ఏఈ హామీ ఇచ్చారు. డివిజన్‌లోని అన్ని కాలనీల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పున్న గణేష్ నేత తెలిపారు.

# పచ్చని పల్లెల్లో కాలకోట విషం...?

- సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సన్నాహాలు?
- డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత
- డంపింగ్ యార్డ్ ఏర్పాటు విరమించుకోవాలి.
- లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని లేవనెత్తుతాం.
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.



**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఇందుకోసం సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో 330 ఎకరాల అసైన్ భూమి సేకరించి టీజీఐఐసీకి అప్పజెప్పిందని తెలిపారు. పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భావించిన స్థానిక రైతులు యువతకు ఇప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలం కేటాయించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ కేటాయిస్తున్నారన్న వార్తతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు విషపూరితమవటం అవడంతో పాటు చర్మవ్యాధులు ఏర్పడతాయని ఇక్కడ స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత పొలాలు నాశనమై పశువులు ఆరోగ్యం దెబ్బతిని మానవ మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ప్రాంత పరిసర గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉపాధి నిచ్చే పరిశ్రమలు కావాలని కాలుష్యం పంచే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న హయత్ నగర్ పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 07 (ప్రజాజ్యోతి)** నిరుపేద కుటుంబాలు కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ప్రతినెల నిరుపేదలకు అందజేస్తున్నారు. దీన్ని కొందరు అక్రమార్కులు వ్యాపారంగా మలుచుకొని రేషన్ బియ్యం లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అధిక ధరలకు ఇతర మార్గాల్లో వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు హయత్ నగర్ పోలీసులు దాడి చేయడం జరిగింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి 12:30 కు( తెల్లవారితే గురువారం ) రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని హయత్ నగర్ పోలీసులకు సమాచారం అందడంతో పెద్ద అంబర్పేటలోని పిస్తా హౌస్ వెనుక వైపు టాటా ఏసీల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని రెండు లారీల్లోకి లోడ్ చేస్తుండడాన్ని గమనించిన హయత్నగర్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోవడమే కాకుండా 13 టన్నులు( 380 బస్తాలు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. యాకత్ పురాకు చెందిన సయ్యద్ కాజా నజీర్, హయత్ నగర్ కు చెందిన ప్రధాన సరఫరాదారు అమిర్ భాష, చంద్రయనగుట్టకు చెందిన మహమ్మద్ సాబీర్, అశోక్ లేలాండ్ బడా దోస్త్ డ్రైవర్( టీజీ 12 టీ 2677) సిద్ధిక్ భాయ్, లారీ డ్రైవర్( జి జె 17 ఎక్స్7177), చతిస్గఢ్ కు చెందిన మరో లారీ డ్రైవర్ షేక్ అఖిల్( బాలాపూర్ నివాసం) వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నగరంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్నట్లుగా తెలిపారు. ప్రధాన నిర్వాహకుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నిందితుల నుండి రెండు ద్విచక్ర వాహనాలు,ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. లారీల్లో బియ్యం పూర్తిగా నిండిన తర్వాత మహారాష్ట్రకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వారు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు కూడా తెలిపారు.

## మానవత్వం చాటుకున్న వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది

గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 07(ప్రజాజ్యోతి):** వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది అంతా ఒకే కుటుంబం అని,పోలీస్ స్టేషన్ సిబ్బందిలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన తామందరం అండగా ఉంటామంటూ చాటి చెబుతున్నారు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న మల్లె బోయిన మల్లయ్య గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఆయన కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సంకల్పంతో వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా 1,20,250( లక్ష ఇరవై వేల రెండు వందల యాబై రూపాయలు) విరాళాలు సేకరించి ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ లో మంచి మనసున్న హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య ను కోల్పోవడం బాధాకరమైన విషయం అన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా బెయోర్షబా ఏజీ చర్చి వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన ముందుముల పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, మే 7 ప్రజా జ్యోతి :** ఉప్పల్ గణేష్ నగర్ లోని బెయోర్షబా ఏజీ చర్చి 38వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గురువారం జరిగిన చర్చి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు ఉప్పల్ ప్రాంతంలోని దైవ భక్తులకు బెయోర్షబా ఏజీ చర్చి ల్యాండ్ మార్క్ గా మారిందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు దైవ సేవలు అందించడంలో పాటు ఎన్నో రకాలుగా అండగా నిలిచిందన్నారు.రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో సి కె బాబు ప్రభాకర్ సల్లా ప్రభాకర్ రెడ్డి,చర్చి సభ్యులు పాల్గొన్నారు

## చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గా పద్మారావు







**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి):** నందిగామ మండల చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గా పద్మారావు గురువారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం సీఈఓ వెంకటయ్య ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

## ఆల్విన్ కాలనీ ఎన్టీఆర్ నగర్‌లో ఆధ్యాత్మిక వేడుకలకు సన్నాహాలు

పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠకు జిల్లా గణేష్ కు ఆహ్వానం



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో గల శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలకు ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేతను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 11-05-2026న ఘనంగా ప్రారంభమై, 13-05-2026న ప్రతిష్ఠ కార్యక్రమంతో ముగియనున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, కాలనీ వాసులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. పంచముఖ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతు సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం

- ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్‌గా గోనె ప్రతాప్‌రెడ్డి బాధ్యతల స్వీకారం



**చేవెళ్ల మే 7 (ప్రజా జ్యోతి):** రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గురువారం ముడిమ్యాల వ్యవసాయ సహకార సంఘంలో ఆయన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యులకు రీ-అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోనె ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి మరో ఆరు నెలలు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అవసరమైన సేవలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ మల్లేష్, డైరెక్టర్లు పడాల రాములు, రాఘవరెడ్డి, సునీల్ చారి, శివకుమార్ రెడ్డి, మాధవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శివరాజ్, నరేందర్, ఉపేందర్ సింగ్, లక్ష్మయ్య, బాలమ్మ, సంఘ సీఈవో భరత్ కుమార్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన-2027పై అవగాహనకు చేవెళ్లలో మారథాన్

- సెల్ఫ్ ఎన్యుమరేషన్'పై ప్రజల్లో చైతన్యమే లక్ష్యం
- మున్సిపల్ కమిషనర్ యాదగిరి




**చేవెళ్ల, మే 7 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న "జనగణన-2027" కార్యక్రమంలో భాగంగా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఉదయం చేవెళ్ల పట్టణంలో మారథాన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. ఉదయం 7 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమయ్యే ఈ మారథాన్ బస్టాండ్ మీదుగా శంకర్‌పల్లి చౌరస్తా వరకు కొనసాగనుంది. ప్రజలు తమ వివరాలను మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానంపై చైతన్యం కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. జనగణన ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానం ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతులంతా భూముల సర్వేకు సహకరించాలి

- సిఐ నందీశ్వర్ రెడ్డి
- సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులతో సిఐ సమావేశం



**యాచారం మే 07 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లిలో సర్వేను అడ్డుకుంటున్నారన్న నేపథ్యంలో గురువారం సిఐ నందీశ్వర్ రెడ్డి ఇతర పోలీసుల బృందం ఆధ్వర్యంలో మొండి గౌరెల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామస్తులతో సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలో అసైన్మెంట్ భూ సర్వేకు రైతులంతా సహకరించాలని రైతులంతా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న సర్వేను మొదట ఆరై రామకృష్ణ, జిపిఓ భాస్కర్ ను సర్వే తీరులో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు మెరుగైన పరిహారాన్ని కోరడం సరైందిగా భావిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నకిలీ రైతులని గుర్తించి తద్వారా నిజమైన రైతులకి అన్యాయం జరగవద్దని ఆకాంక్షిస్తున్నామన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనవ్వకుండా అధికారులకు రైతుల పేరా ఉన్న విస్తీర్ణాన్ని చూయించి భూమికి సంబంధించిన డాక్యుమెంట్లని సర్వే సమయంలో అధికారులకు అందజేయాలని రైతులను విజ్ఞప్తి చేశారు. కొంతమంది దొంగతనంగా పట్టాలు పొందారని దొంగతనంగా పట్టాలు చేయించుకున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ రైతు వేదికలో రైతు వారోత్సవాలు

రైతులకు ఆధునిక సాగు విధానాలు, సౌర విద్యుత్ పథకాలపై అవగాహన





**మొయినాబాద్: మే 07 (ప్రజా జ్యోతి):** మోయినాబాద్ మండల రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. మనయ్య ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ హేము, ఏడీఈ రమేష్, గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ సభ్యులు జంగయ్య పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి పి. అనూరాధ, ఏఈఓలు ఎన్. సునీల్ కుమార్ మరియు కుమార్ హాజరయ్యారు. మండలంలోని పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో పంటల నిర్వహణ, నీటి పొదుపు, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు ఇచ్చి పంటల దిగుబడులు పెంచుకునే మార్గాలను వివరించారు. ఈ సందర్భంగా ఏడీఈ రమేష్ మాట్లాడుతూ పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ పథకాల ద్వారా రైతులు సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, దరఖాస్తు విధానం, పథకాల ప్రయోజనాలపై రైతులకు వివరించారు.

అలాగే కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. భిక్షపతికి జేసెన్ కంపెనీ ఆధ్వర్యంలో వరి గడ్డి బేలర్ యంత్రాన్ని అందజేశారు. ఈ యంత్రం ద్వారా వరి గడ్డిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# వివేకనంద నగర్ డివిజన్ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట


రామకృష్ణ వీధిలో భారీ స్వచ్ఛత కార్యక్రమం -- మట్టి దిబ్బలు, చెత్త తొలగింపు

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకనంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత కోసం కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ ట్రాక్టర్ సహాయంతో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు, రాళ్లు, చెత్త చెదారం, పాత పురాతన వస్తువులు పూర్తిగా తొలగించి కాలనీ అంతటా పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. కాలనీలోని ప్రధాన వీధులు, అంతర్గత రోడ్లపై మిగిలిపోయిన మట్టి దిబ్బలను పూర్తిగా తొలగించి రోడ్లను శుభ్రంగా మార్చడం పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పరిశుభ్రమైన కాలనీ నిర్మాణమే తమ లక్ష్యమని కమిటీ సభ్యులు తెలిపారు.



ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి ఇబ్బందులు, వీధి దీపాల సమస్యలు లేదా ఇతర పౌర సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే కాలనీవాసులకు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త చెదారం రోడ్లపై వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా నిర్లక్ష్యంగా రోడ్లపై చెత్త వేస్తే మున్సిపల్ అధికారులు, కాలనీ కమిటీ సభ్యులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.




# బండిరమేష్‌కు ఘన సన్మానం.. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించిన కాంగ్రెస్ నేతలు

**కూకట్‌పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్‌కు కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. కూకట్‌పల్లిలోని ఆంజనేయనగర్ కాలనీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాప్ రెడ్డి, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కర్క పెంటయ్య, కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు తో కలిసి బండి రమేష్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవ పట్ల నిబద్ధత, పార్టీ పట్ల విశ్వాసంతో ఎంతో తక్కువ సమయంలోనే బండి రమేష్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని కొనియాడారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ప్రజల మన్ననలు పొందుతూ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తులో మరిన్ని కీలక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బండి రమేష్ చేస్తున్న కృషి అభినందనీయమని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకొస్తున్న నాయకుడిగా ఎదుగుతున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, సతీష్ రెడ్డి, కొండల్ రెడ్డి, అరవింద్ రెడ్డి, మేకల మైఖేల్, అశోక్, సంజీవరావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.








# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చెయ్యొద్దు

- సర్పంచులు ఎర్రోళ్ల జగన్,గోవింద్ నాయక్,బాసు నాయక్,బోకుల శ్రీరాములు
- డంపింగ్ యార్డ్ ఏర్పాటు విరమించుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
- కలెక్టర్,ఆర్డిఓకి వినతి పత్రం అందజేసిన సర్పంచ్లు, నాయకులు





**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి):** సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయొద్దని సర్పంచులు ఎర్రోళ్ల జగన్,గోవింద్ నాయక్,బాసు నాయక్,బోకుల శ్రీరాములు అన్నారు.గురువారం సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలోని డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, ఆర్డీవో కి సర్పంచులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో 330 ఎకరాల అసైన్ భూమి సేకరించి టీజీఐఐసీకి అప్పజెప్పిందని వారు తెలిపారు.పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భావించిన స్థానిక రైతులు యువతకు ఇప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలం కేటాయించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ కేటాయిస్తున్నారన్న వార్తతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు విషపూరితమవటం అవడంతో పాటు చర్మవ్యాధులు ఏర్పడతాయని ఇక్కడ స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత పొలాలు నాశనమై పశువులు ఆరోగ్యం దెబ్బతిని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రాంత పరిసర గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉపాధి నిచ్చే పరిశ్రమలు కావాలని కాలుష్యం పంచే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,ఎస్బి పల్లి సురేష్, వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా లేబర్ కార్డులు కలిగి ఉండాలి

- సహాయ కార్మిక అధికారి ప్రమీల
- భవన నిర్మాణ కార్మికులసంక్షేమ పథకాలపై అవగాహన




**యాచారం, మే 07 (ప్రజా జ్యోతి):** అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు లేబర్ కార్డులు (ఈ శ్రామ్) వినియోగించుకోవాలని సహాయ కార్మిక అధికారి ప్రమీల చెప్పారు. మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడలో భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు అందజేసే కార్డుల ఆవశ్యకతపై కార్మికులకు అవగాహన కల్పించారు. ప్రతి కార్మికునికి లేబర్ కార్డులు ఎంతగానో దోహదపడతాయన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న కార్డులు ఐదేళ్ల కాల వ్యవధి కలిగి ఉంటాయని చెప్పారు. కార్డును రెన్యువల్ చేయించుకున్న వారికి మెరుగైన సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రసూతి, వివాహాలకు, సహజ మరణాలకు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రిజిస్ట్రేషన్ కార్డులతో ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ప్రతి కార్మికునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన వధువు కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థిక సాయం



**మేడ్చల్, మే 7 (ప్రజాజ్యోతి):** మంచి, చెడులోనూ స్థానిక వార్డు ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూనే, తన వంతు సహాయ సహకారాలు ప్రజలకు అందిస్తానని ఎల్లంపేట్ మునిసిపాలిటీ నాలుగవ వార్డు కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ అన్నారు. గురువారం వార్డు పరిధి రాజ బొల్లారం తండాకు చెందిన మాలోత్ నీలా లక్ష్మణ్ నాయక్ కూతురి వివాహ మహోత్సవ సందర్భంగా వారికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్థానికంగా వార్డు పరిధిలో ఇబ్బందులే కాకుండా, వార్డు ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ప్రతినిత్యం ముందు ఉంటామని అన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై సమన్వయ సమావేశం

ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు

ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి





**ఉప్పల్, మే 7, ప్రజా జ్యోతి :** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులకు తెలిపారు. తేది. 07.05.2026,గురువారం రోజున తార్నాకలోని ఎంఎంసి ప్రధాన కార్యాలయంలో ఉప్పల్ ఎలివేటెడ్ నిర్మాణ పనుల పురోగతి, మార్గ మళ్లింపులు రోడ్ల మూసివేతల నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల కారణంగా ప్రయాణికులకు ట్రాఫిక్ రద్దీ, అసౌకర్యం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, సూచిక బోర్డుల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే నిర్మాణ సంస్థ చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. పనుల అమలులో అన్ని శాఖల మధ్య సమన్వయం సమర్థవంతంగా ఉండాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ విభాగం, ట్రాఫిక్ విభాగం, టీజీఎస్ఆర్టీసీ, టౌన్ ప్లానింగ్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, హెచ్ఎండీఏ, టీజీఎస్పీడీసీఎల్ అధికారులు నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అన్ని విధాలా అండగా ఉంటా

ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ మే 7, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గంలోని గణేష్ నగర్‌లో ఉన్న బెయోర్షబా ఏజీ చర్చి 38వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం ప్రారంభంలో చర్చి పాస్టర్లు సభ్యులు ఎమ్మెల్యే గారిని ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే పాల్గొని, ప్రాంత ప్రజల శాంతి, అభివృద్ధి, ఐక్యత కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా చర్చి ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ ప్రాంతంలోని క్రైస్తవ భక్తులకు బెయోర్షబా ఏజీ చర్చి ఒక విశ్వాస కేంద్రంగా, ల్యాండ్‌మార్క్‌గా మారిందని అన్నారు. చర్చి కేవలం ఆధ్యాత్మిక సేవలు మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేసే ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు.

క్రైస్తవ సోదర సోదరీమణులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఈ చర్చి మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకుంటూ ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిమోతీ, సి.కె బాబు చర్చి నిర్వాహకులు, సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫోక్సోకేస్ నమోదు: రిమాండ్.!




**ఇబ్రహీంపట్నం 07 మే ప్రజాజ్యోతి:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫోక్సోకేస్ నమోదయిందని పోలీసులు తెలిపారు. ఆదిభట్ల మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, ఫోక్సో కేస్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## చలో పెరేడ్ గ్రౌండ్ ఈనెల 10న భారీ బహిరంగ సభ



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా మే 10న పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బి.యన్.రెడ్డి డివిజన్‌లో బీజేపీ నాయకులు ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద పార్క్, గౌతమ్ బుద్ధ పార్క్, శ్రీకృష్ణదేవరాయ పార్క్‌లలో వాకర్స్‌కు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి, మొద్దు లచ్చి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్య రహిత వార్డులే లక్ష్యం

– మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి





**చేవెళ్ల, మే 7 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ లో ప్రతి వార్డును సమస్య రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. 17 వ వార్డు రంగారెడ్డి కాలనీలో చాలాకాలంగా నెలకొన్న డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి చర్యలు చేపట్టారు. కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీవాసులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. డ్రైనేజ్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా అజయ్ కుమార్ నియామకం

కూకట్‌పల్లి యువ నాయకుడికి కీలక బాధ్యతలు

**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :**



కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసరి రాజు ఆధ్వర్యంలో పనిచేస్తున్న యువ నాయకుడు అజయ్ కుమార్‌కు రాష్ట్ర స్థాయిలో కీలక పదవి దక్కింది. రాష్ట్ర రజక సంఘం కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా అజయ్ కుమార్‌ను నియమిస్తూ గురువారం నియామక పత్రాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నియామక పత్రం స్వీకరించిన అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ

"నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర రజక సంఘం కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. రజక సంఘం కుటుంబాల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, సంఘ సభ్యుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అజయ్ కుమార్ నియామకంతో కూకట్‌పల్లి ప్రాంత కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న యువ నాయకుడికి ఈ పదవి రావడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు

**రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్**

**తమిళనాడు గవర్నర్ తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి**

**హైద్రాబాద్ :** తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్ ? ప్రజాతీర్పును గౌరవించి తీరాలనిటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారుగాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం దురదృష్టకరం గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేట్లు ఉంది గవర్నర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయని అనుమానాలు కలుగుతున్నాయిసింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్, బొమ్మై కేసు సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయి గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా ? లేక రాజ్యాంగానికి వ్యతిరేఖంగా ప్రవర్తించాలని ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారా? తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోంది ? 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన మార్పును అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందికాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం గవర్నర్ కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు ? కుట్ర రాజకీయాల్లో భాగమే విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టిచేతులతో తిరిగిరావడం చూస్తే ? గవర్నర్ రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోంది రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామమాత్రమే ?

# కరీంనగర్‌లో టెన్షన్.. టెన్షన్...

**కరీంనగర్ :** తెలంగాణలో నేతల మాటలు శృతి మించుతున్నాయి. ఈ మాటల మంటలు కారణంగానే కరీంనగర్‌లో ఉద్రికత పరిస్థితులు నెలకొన్నాయి. బండి సంజయ్, కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య మాటల తూటాలు, సవాళ్ల పర్వం సాగుతోంది. ఇది కాస్త దాడుల వరకు వెళ్లింది. బీఆర్ఎస్ నేతల మాటలకు ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు దాడులకు దెగబడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. రేవంత్, కేటీఆర్ కుమ్మక్కు అయ్యారని అందుకే కాళేశ్వరం సహా ఏ కేసులు కూడా ముందుకు కదలడం లేదని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై కేటీఆర్ కౌంటర్ ఇస్తూ ఎవరు ఎవరితో కుమ్మక్కు అయ్యారో తమకు తెలుసని అన్నారు. చాలా విషయాలు తమ వద్ద ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అన్నింటినీ బయటపెడతామన్నారు. ఎవరికి ఎవరు సహాయ మంత్రిగా ఉన్నారో తేలుస్తామని అన్నారు. కచ్చితంగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తుందని అన్నారు. దీనిపై బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో దూషించారు. మనిషి పుట్టక అంటూ అసభ్యంగా మాట్లాడారు. కరీంనగర్‌లో పూర్తిగా కేటీఆర్‌ను తిరగనివ్వబోమని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు రుజువులు చూపించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ మత్తులో ఏదేదో మాట్లాడుతున్నారని దునుమాడారు. దీనికి బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. డ్రగ్స్ వాడే అలవాటు బండి సంజయ్‌కు ఉందని అన్నారు. ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. తంబాకు, డ్రగ్స్ తినే అలవాటులో బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ దాడిని తట్టుకోలేకపోయిన బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడికి తెగబడ్డారు. లోపల ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే విధ్వంసం సృష్టించారు. దాడులపై పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై బీజేపీ, కాంగ్రెస్ కలిపి హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేపైనే ఈ స్థాయిలో దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తనను చంపేందుకు ఇప్పటికే రెక్కీ నిర్వహించారని ఇదే విషయాన్ని ఉదయం పెట్టిన ప్రెస్ మీట్‌లో చెప్పానని అన్నారు. అదే ఇప్పుడు కనిపించిందన్నారు. తనను చంపేందుకు కత్తులు, బాంబులు, రాడ్లతో వచ్చారని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారి తప్పిందని చెప్పడానికి వరుసగా జరుగుతున్న ఘటనలే ఉదాహరణ అని అన్నారు. దాడులు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. వారిని వెంటనే రిమాండ్‌కు తరలించాలని అన్నారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని అన్నారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తాము రియాక్ట్ అయ్యామని అన్నారు.



**పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్**

కరీంనగర్‌లో టెన్షన్ టెన్షన్. మాటలు హద్దు దాటి దాడుల వరకు వెళ్లాయి. పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి తరలించారు. దీనిపై ఆయన మండిపడ్డారు. దాడులు చేసిన వారిని వదిలేసి తనను అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్టుకు ముందు ప్రెస్‌మీట్ పెట్టిన కౌశిక్ రెడ్డి రేవంత్, బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్‌లో తుపాకి సంస్కృతి పెరుగుతుందని ప్రశ్నించామని అందుకే బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాను ఎప్పుడూ ఎవరినీ రెచ్చగొట్టలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే దానికి తమ పార్టీ నుంచి కౌంటర్ ఇచ్చామన్నారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని కామెంట్ చేయడంతోనే తాము కూడా బండి సంజయ్‌పై అనుమానం వ్యక్తం చేశామన్నారు. అలా తంబాకు, డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే తలపై జుట్టు ఊడిపోయిందని అన్నట్టు చెప్పారు. వారు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తే దాడులు చేస్తారా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని అన్నారు. అందుకే ఎమ్మెల్యేగా తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉన్న తనకే రాష్ట్రంలో రక్షణ లేకుంటే సామాన్యుడి పరిస్థితి ఏంటని నిలదీశారు. ఇలాంటి వారికి అధికారం కట్టబెడితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. వాళ్లా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును తిట్టొచ్చు కానీ తాము మాత్రం కౌంటర్ ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. తనపై జరిగిన దాడిలో ప్రభుత్వ హస్తం కూడా ఉందన్నారు కౌశిక్ రెడ్డి. ఉదయం పెట్టిన ప్రెస్‌మీట్‌లో తనపై హత్యాయత్నం జరుగుతుందని చెప్పానని అన్నారు. దీని కోసం రెక్కీ నిర్వహిస్తున్నారని కూడా వెల్లడించారని వివరించారు. చెప్పినట్టుగానే తనపై రాడ్లు, కత్తులు, బాంబులతో వచ్చి దాడికి తెగబడ్డారని ఆరోపించారు. తన కార్యకర్తలకు గాయాలు అయ్యాయని, తన కారు ధ్వంసమైందని చెప్పారు. పోలీసులకు కూడా గాయాలు అయినట్టు వెల్లడించారు. దాడికి పాల్పడిన వారిపై అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. అయితే ఇక్కడ దాడి చేసిన వారిని వదిలేసి తనను అరెస్టు చేయడంపై మండిపడ్డారు.

# నేను ఆ రోజు బ్రోతల్ కీపర్‌గా వెళ్లా..

**రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా..': మల్కాజిగిరి సీపీ సుమతి**

**హైదరాబాద్ :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి చేపట్టిన సాహసోపేతమైన స్టింగ్ ఆపరేషన్లు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల అర్ధరాత్రి వేళ సాధారణ మహిళగా రోడ్డుపై నిలబడి వేధింపులకు పాల్పడుతున్న 40 మంది పోకిరీలను పట్టుకున్నారు. గతంలోనూ తన ప్రాణాలకు తెగించి హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాలను ఎలా మట్టుబెట్టారో ఆమె ఓ యూట్యూబ్ ఛానెల్‌తో పంచుకున్నారు. పోలీసు డ్రెస్సులో మాత్రమే కాకుండా.. సాధారణ పౌరురాలిగా మారి నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న ఈ ఐపీఎస్ అధికారిణి ప్రస్థానం నేటి యువతకు నిజంగా స్ఫూర్తిదాయకం.సీనియర్ ఐపీఎస్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఓ సాధారణ మహిళగా ఆమె స్రీకెట్ ఆపేరషన్ చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా అర్ధరాత్రి రోడ్డుపై నిలబడిన ఆమెను దాదాపు 40 మంది పోకిరీలు వేధింపులకు పాల్పడ్డారు. జుగుప్సకరమైన మాటలతో ఇబ్బందులకు గురి చేశారు. వారందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే సుమతి ఇలా ఫీల్డ్ ఆపరేషన్లు చేపట్టడం ఇదే తొలిసారు కాదు. ఆమె గంతంలోనూ ఇలాగే సీక్రెట్ ఆపేరషన్లు చేపట్టి అమ్మాయిల అక్రమ రవాణా, వేధింపులకు గురి చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2004 సమయంలో హైదరాబాద్ కూకట్‌పల్లిలో అమ్మాయిలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఓ ముఠా ఆట కట్టించారు. ఆ రోజు ఏం జరిగింది..? ఎలా ఆ ముఠాను పట్టుకున్నారనే విషయాలను ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అమ్మాయిలతో ట్రాఫికింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అప్పట్లో ఓ స్టింగ్ ఆపరేషన్ చేపట్టాం. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల రైడ్ చేశాం. చివరగా.. కూకట్‌పల్లి, చందానగర్ ఏరియాలో మాకు ఓ ఇన్ఫర్మేషన్ దొరికింది. అమ్మాయిలను రొంపిలోకి దింపుతున్న వాళ్లను పట్టుకునేందుకు నేను కూడా ఓ బ్రోతల్ కీపర్‌లాగా వెళ్లాలనుకున్నా. మేం చేసిన ఆపరేషన్‌లో అదొక భాగం. దీంతో నేను బిజినెస్ చేసేవాళ్ల దగ్గరకు వెళ్లా. వెళ్తూ వెళ్తూ వెపన్ పెట్టుకున్నా. అమ్మాయిలను సప్లయ్ చేసేవాళ్ల ఆటో ఎక్కి కూకట్‌పల్లి నుంచి బయల్దేరాం. అలా వెళ్తున్న క్రమంలో నన్ను ఫాలో అవుతున్న ఇద్దరు ఎస్సైల వెహికల్ మిస్ అయిపోయింది. చివరకు నన్ను ఓ బ్రోకర్ అమ్మాయిలను ట్రాఫికింగ్ చేసే చోటుకు తీసుకెళ్లారు.అక్కడ లావుగా ఉన్న ఉ ముగ్గురు లేడీస్ ఉన్నారు. వారితో మాట్లాడటానికి వచ్చిన మరికొందరు అమ్మాయిల సప్లయర్స్ కూడా ఉన్నారు. ఇది చాలా సినిమాటిక్‌గా ఉంది. నన్ను చూసి వాళ్లకు డౌట్ వచ్చింది. ఇంత యంగ్ ఉంది నిజంగానే బ్రోకరా..? అని సందేహించారు. కానీ నేను వాళ్లను చాలా తెలివిగా నమ్మించాను. నేను ఆర్గనైజర్‌గా అక్కడకు వెళ్లి.. నా దగ్గర 10 మంది అమ్మాయిలు ఉన్నారని చెప్పా. దాంతో వాళ్లలో ఒకడు మీ లోకెషన్ దగ్గరకు తీసుకెళ్లమని బలవంతపెట్టాడు. ఇప్పుడు కాదు..15 రోజుల తర్వాత కాంటాక్ట్ అవుతా అని చెప్పా. అయినా వాళ్లు ఇప్పుడే కాంటాక్ట్ ఇవ్వాలని చెప్పటంతో వారికి అనుమానం రాకుండా వారితో పాటే ఆటోలో ఎక్కి బయల్దేరాం. అలా తిరిగి కూకట్‌పల్లి వరకు వచ్చాం. పోలీసులకు నాకు కాంటాక్ట్ లేదు. సైట్‌లోకి ఎవరూ రాలేదు. దాంతో రెండు నిమిషాల్లో ఫోన్ చేసుకొని వస్తానని సినిమాల్లో చూపించిన మాదిరిగా బురిడీ కొట్టించి మా వాళ్లను అక్కడకు పిలిపించా.అమ్మాయిలను సప్లయ్ చేసే ఆర్గనైజర్లు, ఆ ముఠా సభ్యులు దొరికిపోయారు. కానీ ఆ రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా. ఏ మాత్రం తేడా వచ్చినా.. నేను సేవ్ అవ్వలేను.. డిపార్ట్‌మెంట్ ఇబ్బందుల్లో పడుతుంది. కానీ నా దగ్గర వెపన్ ఉండటమే నా ధైర్యం. అమ్మాయిలు ఏ సమయంలోనైనా ధైర్యంగా ఉండాలి. మనల్ని మనం కాపాడుకునేందుకు ప్రయత్నించాలి. కాలేజీలో చదువుకునే సమయంలో నేను కూడా చాలా సార్లు వేధింపులకు గురయ్యా. కానీ ధైర్యంగా ముందుడుగా వేయాలి. తల్లిదండ్రులు కూడా అమ్మాయిల్లో ధైర్యాన్ని నూరిపోయాలి.' అని సీపీ సుమతి వెల్లడించారు.





# విద్యార్థులకు రేవంత్ సర్కార్ తీపి కబురు..

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ముందుగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకే నిధుల విడుదలలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏ ఏడాది ఫీజులు ఆ ఏడాదే చెల్లించేలా ఎస్సీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మరోవైపు.. విద్యా వ్యవస్థలో సంస్కరణల నేపథ్యంలో ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను బోర్డు తాత్కాలికంగా రద్దు చేసింది.తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఫీ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు 2026-27 విద్యాసంవత్సరం నుండి కొత్త విధానాన్ని తీసుకురాబోతోంది. ఇందుకోసం సంక్షేమ శాఖల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమ శాఖ పలు కీలక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఫస్ట్ కమ్ – ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అంటే ఎవరు ముందుగా దరఖాస్తు చేసుకుంటే వారికే నిధుల విడుదలలో తొలి ప్రాధాన్యత లభిస్తుంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం.. ఒక విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను మరుసటి ఏడాది చెల్లించే ఆనవాయితీ ఉంది. దీనివల్ల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీనిని అధిగమించేందుకు ఇకపై ఏ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను అదే ఏడాదిలో పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏటా సుమారు రూ.2,300 కోట్ల నుంచి రూ.2,400 కోట్ల వరకు ఉండే ఈ నిధులను ఒకేసారి విడుదల చేయాలా? లేక విడతల వారీగా ఇవ్వాలా? అనే అంశంపై స్పష్టమైన టైమ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో.. అడ్మిషన్లు ప్రారంభమయ్యేలోపే ప్రభుత్వం దీనిపై పూర్తి స్పష్టత ఇవ్వనుంది.ఇదిలా ఉండగా.. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి విద్యార్థులకు షాక్ ఇస్తూ అడ్మిషన్ల షెడ్యూల్‌ను తాత్కాలికంగా రద్దు చేసింది. మే 4న విడుదల చేసిన అడ్మిషన్ల సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు బోర్డు కార్యదర్శి ప్రకటించారు.

## బిజినెస్

### గంటల వ్యవధిలో మారిపోయిన బంగారం ధరలు!

మే 2026 ప్రారంభం నుంచి తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు.. మళ్లీ పెరుగుదల దిశగా అడుగులు వేసాయి. ఈ రోజు 24 గంటల వ్యవధిలోనే గోల్డ్ ధరలు మరోమారు ఎగబాకాయికి. దీంతో దేశంలోని ప్రధాన నగరాలలో పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో లేటెస్ట్ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో వివరంగా తెలుసుకుందాం.



శుక్రవారం ఉదయం హైదరాబాద్, విజయవాడలలో 1,39,750 రూపాయల వద్ద ఉన్న 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు.. సాయంత్రానికి 1,40,250 వద్దకు చేరాయి. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 1,52,460 నుంచి 1,53,000 రూపాయల వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే 24 గంటలు గడవకముందే పసిడి ధరల్లో ఎంత మార్పు జరిగిందో స్పష్టంగా తెలుస్తోంది. ఢిల్లీలో కూడా బంగారం ధరల్లో స్వల్ప మార్పులు జరిగాయి. దీంతో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,53,150 వద్దకు, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,400 వద్దకు చేరింది. అయితే చెన్నైలో మాత్రం ధరలు కేవలం తులం మీద 10 రూపాయలు మాత్రమే తగ్గింది. దీంతో ఇక్కడ బంగారం ధరల్లో చెప్పుకోదగ్గ మార్పు కనిపించలేదు.

### హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ తగ్గింపు

న్యూఢిల్లీ, మే 7: ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎంపిక చేసిన రుణాలపై ఎంసీఎల్ఆర్ (మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్)ను స్వల్పంగా తగ్గించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో నెల కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటు 8.10 శాతం నుంచి 8.05 శాతానికి దిగిరానుండగా, మూడు నెలల రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.15 శాతానికి, ఆరు నెలల రుణాలపై వడ్డీరేటును 8.35 శాతం నుంచి 8.30 శాతానికి దించింది. మరోవైపు, ఏడాది, రెండేండ్ల కాలపరిమితితో కూడిన రుణాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. కానీ, మూడేండ్ల కాలపరిమితితో కూడిన రుణాలపై వడ్డీరేటును 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.55 శాతం నుంచి 8.60 శాతానికి చేరుకున్నది. ఈ నూతన రేట్లు గురువారం నుంచి అమలులోకి వచ్చాయి. డిపాజిట్లర్లకు బ్యాంక్ గుడ్‌న్యూస్‌ను అందించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డిపాజిట్లపై 2.75 శాతం నుంచి 6.50 శాతం లోపు వడ్డీని ఆఫర్ చేస్తుండగా, సీనియర్ సిటిజన్లకు 3.25 శాతం నుంచి 7 శాతం లోపు ఆఫర్ చేస్తున్నది. వీటితోపాటు మూడేండ్ల నుంచి 4 ఏండ్లు 7 నెలల లోపు టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు సవరించడంతో వడ్డీరేటు 6.40 శాతం నుంచి 6.50 శాతానికి చేరుకున్నది.




# స్కైరూట్ @ 1.1 బిలియన్ డాలర్లు

యునికార్న్‌గా అవతరించిన హైదరాబాదీ టెక్ కంపెనీ


న్యూఢిల్లీ, మే 7: హైదరాబాద్ ఆధారిత స్పేస్ టెక్నాలజీ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ యునికార్న్‌గా అవతరించింది. దేశంలోనే తమది తొలి స్పేస్-టెక్ యునికార్న్ అని గురువారం ఆ కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇటీవల సమీకరించిన దాదాపు 60 మిలియన్ డాలర్లతో తమ సంస్థ విలువ 1.1 బిలియన్ డాలర్లకు చేరిందని పేర్కొన్నాయి.

కంపెనీ వాల్యూ బిలియన్ డాలర్లు దాటితే దానిని యూనికార్న్‌గా పరిగణిస్తారన్న విషయం తెలిసిందే. కాగా, షెర్పలో వెంచర్స్, సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జీఐసీ, గ్రీన్‌కో గ్రూప్ వ్యవస్థాపకులు, అర్కమ్ వెంచర్స్ మరికొన్ని సంస్థల నుంచి ఫండింగ్ పొందినట్టు ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ వివరించింది. కాగా, అంతరిక్షంలోకి వెళ్లడం ఇప్పుడు మన ముందున్న ప్రధాన సవాళ్లలో ఒకటని, స్కైరూట్ ఆ సవాళ్లను అధిగమించేందుకు చక్కని మార్గాలను నిర్మిస్తున్నదని, భవిష్యత్తులో ఈ పరిశ్రమలో అద్భుత విజయాలు ఖాయమన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా షెర్పలో వెంచర్స్ వ్యవస్థాపకుడు రామ్ శ్రీరామ్ ఓ ప్రకటనలో వ్యక్తం చేశారు. ఇక విక్రమ్-1 ప్రయోగానికి సిద్ధమవుతున్న నేపథ్యంలోనే స్కైరూట్ తాజా ఫండింగ్‌కు దిగింది. విక్రమ్-1.. భారత్‌లో ఓ ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన తొలి రాకెట్ కావడం విశేషం. గ్లోబల్ శాటిలైట్ కార్యకలాపాల కోసం అంతరిక్షంలోకి పంపడానికి దీన్ని రూపొందించారు. ఇదిలావుంటే విక్రమ్-1 ప్రయోగానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నామని ఈ సందర్భంగా స్కైరూట్ సీఈవో, ఆ సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన పవన్ కుమార్ చందన ఓ ప్రకటనలో అన్నారు. అలాగే ఈ ప్రయోగాన్ని ఇటు భారత్‌కు, అటు ప్రపంచ అంతరిక్ష రంగానికి కీలక మైలురాయిగా అభివర్ణించారు. అంతేగాక మున్ముందు తమ కంపెనీలోకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ మదుపర్ల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాగలవన్న విశ్వాసాన్ని సైతం కనబర్చారు.



# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా.. పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే.. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా.. బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా.. వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.




# లఖ్‌నవూ గెలిచింది





ప్లేఆఫ్స్ ఆశలు దాదాపుగా లేనట్లే.. అన్నీ గెలిచినా ముందుకెళ్తుందన్న గ్యారంటీ లేదు.. వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో పరాజయంపాలైంది. అలాంటి జట్టు ఐపీఎల్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడిస్తుందా? గెలుపు సహజంగా ఆర్సీబీదే అని అంతా అనుకున్నారు.. కానీ ఎవరూ ఊహించని విధంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ విజయాన్ని అందుకుంది. మిచెల్ మార్ష్ సెంచరీతో మెరిసిన వేళ విజయం సొంతం చేసుకున్న లఖ్‌నవూ సాంకేతికంగా ఇంకా ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కాస్త ఉపశమనం. వరుస ఓటములతో తల్లడిల్లిన ఆ జట్టు ఎట్టకేలకు విజయాన్నందుకుంది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. మిచెల్ మార్ష్ (111; 56 బంతుల్లో 9ఐ4, 9ఐ6) మెరుపు శతకం బాదడంతో మొదట లఖ్‌నవూ 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. పూరన్ (38; 23 బంతుల్లో 4ఐ4, 1ఐ6), పంత్ (32 నాటౌట్; 10 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రాణించారు. డక్‌వర్త్ లూయిస్ విధానంలో లక్ష్యాన్ని 213 పరుగులకు సవరించగా ఛేదనలో ఆర్సీబీ తడబడింది. 6 వికెట్లకు 203 పరుగులే చేయగలిగింది. రజత్ పాటీదార్ (61; 31 బంతుల్లో 3ఐ4, 6ఐ6) టాప్ స్కోరర్. టిమ్ డేవిడ్ (40; 17 బంతుల్లో 4ఐ4, 3ఐ6) రాణించాడు. ప్రిన్స్ యాదవ్ (3/33), షాబాజ్ అహ్మద్ (2/33) ఆర్సీబీని దెబ్బతీశారు.

**బెంగళూరు తడబాటు:**

ఛేదనలో ఆరంభం ఆర్సీబీకి పెద్ద షాక్. 9 పరుగులకే ఓపెనర్లు బెతెల్ (4), కోహ్లి (0) నిష్క్రమించారు. బెతెల్‌ను షమి వెనక్కి పంపగా.. కోహ్లిని ప్రిన్స్ యాదవ్ బౌల్డ్ చేశాడు. ఆ దశలో కెప్టెన్ పాటీదార్, పడిక్కల్ నిలిచారు. పడిక్కల్ చక్కని షాట్లు ఆడాడు. నిలదొక్కుకోవడానికి సమయం తీసుకున్న పాటీదార్.. క్రమంగా చెలరేగిపోయాడు. ధనాధన్ షాట్లతో సిక్స్‌లు బాదేస్తూ జోరుగా పరుగుల వేట సాగించాడు. దిగ్వేశ్ రాఠి, మయాంక్ యాదవ్ ఓవర్లలో రెండేసి సిక్స్‌లు బాదాడు. పాటీదార్ 26 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. 10 ఓవర్లలో 104/2తో ఆర్సీబీ బలమైన స్థితిలో నిలిచింది. అయితే ఆ జట్టు సాఫీగా లక్ష్యం దిశగా సాగుతున్న దశలో 8 పరుగుల వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి లఖ్‌నవూ బలంగా పోటీలోకి వచ్చింది. పైచేయిలో నిలిచింది. ప్రిన్స్ ఒకే ఓవర్లో పడిక్కల్ (34), జితేశ్ శర్మలను ఔట్ చేసి ఆర్సీబీని గట్టి దెబ్బతీశాడు. జోరుమీదున్న పాటీదార్‌ను షాబాజ్ వెనక్కి పంపాడు. 112/5తో బెంగళూరు చిక్కుల్లో పడింది. ఆ తర్వాత ధనాధన్ ఇన్నింగ్స్ ఆడిన టిమ్ డేవిడ్‌ను 16వ ఓవర్లో షాబాజ్ ఔట్ చేశాడు. గెలవాలంటే ఆఖరి 3 ఓవర్లలో ఆర్సీబీ 47 పరుగులు చేయాల్సిన స్థితి. ఆ దశలో కృనాల్ విధ్వంసక బ్యాటింగ్‌తో లఖ్‌నవూను కలవర పెట్టాడు. కానీ ఆర్సీబీకి ఓటమి తప్పలేదు.

**దంచేసిన మార్ష్:**

లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో మార్ష్ ఆటే హైలైట్. చెలరేగి ఆడిన అతడు ఆ జట్టు బలమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు.




లఖ్‌నవూ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. మార్ష్ ధనాధన్ బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (17; 24 బంతుల్లో 1ఐ4) పరుగుల కోసం కష్టపడ్డా, షాట్లు ఆడేందుకు ఇబ్బందిపడ్డా.. మార్ష్ మాత్రం విధ్వంసక షాట్లతో విరుచుకుపడ్డాడు. హేజిల్‌వుడ్ ఓవర్లో స్ట్రెయిట్ సిక్స్‌తో మొదలైంది మార్ష్ జోరు. అదే ఓవర్లో అలాంటిదే బౌలర్ తలమీదుగా అతడు మరో సిక్స్ బాదేశాడు. భువనేశ్వర్, కృనాల్ పాండ్యలనూ మార్ష్ వదల్లేదు. విధ్వంసం కొనసాగిస్తూ రసిఖ్ సలామ్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టాడు. హేజిల్‌వుడ్ ఓవర్లో మూడు బంతులను బౌండరీ దాటించాడు. ఈ క్రమంలో మార్ష్ 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించడం విశేషం. మరో వైపు అర్షిన్ సింగిల్స్ కూడా ఎక్కువగా తీయలేకపోయాడు. ఎదుర్కొన్న తొలి 22 బంతుల్లో అతడు 17 పరుగులు మాత్రమే చేశాడు. అయినా మార్ష్ మెరుపుల కారణంగా లఖ్‌నవూ 9 ఓవర్లలో 95/0తో బలమైన స్థితిలో నిలిచింది. ఆ దశలో వర్షం కారణంగా చాలా సమయం వృథా అయింది. తిరిగి ఆట మొదలయ్యాక అర్షిన్ ఔట్ కాగా.. మార్ష్ వీర బాదుడును కొనసాగించాడు. బలమైన షాట్లతో అలరించిన అతడు.. షెపర్డ్ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లతో సెంచరీ (49 బంతుల్లో) పూర్తి చేశాడు. మరోవైపు పూరన్ నిలిచాడు. అయితే లఖ్‌నవూ 14 ఓవర్లలో 145/1తో ఉండగా వర్షం తిరిగి మొదలైంది. మళ్లీ సమయం వృథా అయింది. ఓ ఓవర్‌ను తగ్గించారు. మార్ష్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేసినా.. పంత్ విరుచుకుపడడంతో ఆఖరి మూడు ఓవర్లలో లఖ్‌నవూ 44 పరుగులు రాబట్టింది. హేజిల్‌వుడ్ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్స్ బాదిన పంత్.. ఆఖరి ఓవర్లో, సలామ్ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6తో మెరుపు ముగింపునిచ్చాడు. పూరన్ చివరి ఓవర్లో వెనుదిరిగాడు. అతడు మార్ష్‌తో రెండో వికెట్‌కు 70, పంత్‌తో మూడో వికెట్‌కు 29 పరుగులు జోడించాడు.

**లఖ్‌నవూ ఇన్నింగ్స్:**

మిచెల్ మార్ష్ (సి) బెతెల్ (బి) హేజిల్‌వుడ్ 111; అర్షిన్ కులకర్ణి (సి) పాటీదార్ (బి) కృనాల్ 17; పూరన్ (సి) కృనాల్ (బి) రసిఖ్ సలామ్ 38; పంత్ నాటౌట్ 32; మార్‌క్రమ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 10 మొత్తం: (19 ఓవర్లలో 3 వికెట్లకు) 209; వికెట్ల పతనం: 1-95, 2-165, 3-194; బౌలింగ్: భువనేశ్వర్ 4-0-34-0; హేజిల్‌వుడ్ 4-0-49-1; కృనాల్ 4-0-31-1; రసిఖ్ సలామ్ 4-0-53-1; సుయాశ్ శర్మ 2-0-21-0; షెపర్డ్ 1-0-16-0

**బెంగళూరు ఇన్నింగ్స్:**

బెతెల్ (సి) ప్రిన్స్ (బి) షమి 4; కోహ్లి (బి) ప్రిన్స్ 0; పడిక్కల్ (సి) అండ్ (బి) ప్రిన్స్ 34; పాటీదార్ (సి) మార్‌క్రమ్ (బి) షాబాజ్ 61; జితేశ్ (సి) పంత్ (బి) ప్రిన్స్ 1; డేవిడ్ (సి) దిగ్వేశ్ (బి) షాబాజ్ 40; కృనాల్ నాటౌట్ 28; షెపర్డ్ నాటౌట్ 23; ఎక్స్‌ట్రాలు 12, మొత్తం: (19 ఓవర్లలో 6 వికెట్లకు) 203; వికెట్ల పతనం: 1-9, 2-9, 3-104, 4-106, 5-112, 6-158; బౌలింగ్: షమి 4-0-33-1; ప్రిన్స్ యాదవ్ 4-0-33-3; మయాంక్ 4-0-50-0; దిగ్వేశ్ 4-0-50-0; షాబాజ్ 3-0-33-2

# బర్త్ డేకి గ్రాండ్‌గా...

అభిమాన హీరో పుట్టినరోజు దగ్గర పడుతోందంటే అభిమానులు ఆ హీరో తాజా చిత్రాల అప్‌డేట్స్‌ని ఆశిస్తారు. ప్రస్తుతం ఎన్టీఆర్ అభిమానులు అలానే అప్‌డేట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నెల 20న ఈ హీరో పుట్టినరోజు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ ఆశించేవాటిలో ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందనున్న సినిమా ఒకటి. బర్త్ డేకి గ్రాండ్‌గా ఒక వీడియోను విడుదల చేయడానికి ఈ టీమ్ సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ వీడియోలో విజుల్ ఎఫెక్ట్స్ భారీగా ఉంటాయని టాక్. కుమార స్వామి నేపథ్యంలో త్రివిక్రమ్ తెరకెక్కించనున్న ఈ మైథలాజికల్ మూవీకి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు ఓ వార్త ప్రచారంలో ఉంది. మరి... ప్రచారంలో ఉన్నట్లు వీడియోను విడుదల చేస్తారా? ఆ రోజు టైటిల్‌ని కూడా ప్రకటిస్తారా? అనేది వేచి చూడాల్సిందే. ఇక ఈ సినిమా అంగీకరించాక కుమార స్వామి గురించి తెలుసుకోవడానికి ఎన్టీఆర్ పుస్తకాలు చదువుతున్నారట. ఇదిలా ఉంటే... ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నారు ఎన్టీఆర్. అలాగే 'దేవర' రెండో భాగం కూడా ఉంది.





# హృదయాన్ని కదిలిస్తుంది

హృదయాల్ని స్పృశించే అందమైన భావోద్వేగాలతో 'గోదారి గట్టుపైన' చిత్రాన్ని తెరకెక్కించామని, ఈ వేసవిలో అందరూ ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన సినిమా ఇదని అన్నారు చిత్ర కథానాయకుడు సుమంత్ ప్రభాస్. సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. మానవ విలువలు ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, ఈ సినిమా చూశాక తండ్రీకూతుళ్ల అనుబంధం తాలూకు గాఢత అర్థమవుతుందని, ప్రతీ అమ్మాయి వాళ్ల నాన్నకు ఫోన్‌చేసి 'ఐ లవ్ యూ డాడీ' అని చెబుతుందని సుమంత్ ప్రభాస్ అన్నారు. కూతురిని అమితంగా ప్రేమించే తండ్రి కథ ఇదని దర్శకుడు సుభాష్‌చంద్ర తెలిపారు. థియేటర్‌లో చూసి ఫీల్ కావాల్సిన సినిమా ఇదని నిర్మాత అభినవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్

త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ , అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని దర్శకుడు. అరవింద్ మాండ్యం నిర్మాత. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 15న విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. 'మనం నిజజీవితంలో చూసే పాత్రలు, సంఘటనలతో కూడిన ప్రేమకథ ఇది. ఈ ప్రేమకథలోని సంఘర్షణ అందరికీ కనెక్టయ్యేలా ఉంటుంది. అందరికీ గుర్తుండిపోయే సినిమా ఇది' అని దర్శకుడు మధుదీప్ నమ్మకం వ్యక్తంచేశారు. ఇంకా నిర్మాత అరవింద్, హీరోహీరోయిన్లు త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, పంపిణీదారుడు ముత్యాల రాందాస్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: రవికుమార్.వి, సంగీతం: ప్రకాశ్ చెరుకూరి, అరుణ్ చిలువేరు, సమర్పణ: సీహెచ్‌వీఎస్‌ఎన్ బాబ్జీ, నిర్మాణం: లోటస్ క్రియేటివ్ వర్క్స్.

# వినోదాన్ని పంచే 'పురుషః'



పవన్‌కల్యాణ్ బత్తుల హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'పురుషః'. వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. బత్తుల కోటేశ్వర రావు నిర్మాత. ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. గురువారం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ..విభిన్న కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించామని, ఆద్యంతం వినోదంతో మెప్పిస్తుందని అన్నారు. ప్రచార చిత్రాలకు వచ్చిన స్పందన సినిమా విజయంపై నమ్మకాన్ని పెంచిందని నిర్మాత చెప్పారు. సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్నందిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com